

# ఎవ్వరిదీ పాపం?

వాసిరెడ్డి కాశీరత్నం

"ఒరేయి, అంతా జాగ్రత్తగా చీకట్లో జరిగి కూర్చోండి.... చప్పుడు చేశారా - చంపేస్తాను నాయాళ్ళలారా? కర్రలు అందరి దగ్గరా వున్నాయా? లడీగా పట్టు కుక్కాకోండి. ఓరి రవణొరేయ్,

నువ్వు మాత్రం రోడ్డు మీద నిల బడి వుండు. లారీ కనపడగానే విజిల్ యెయ్యి. తెలిసిందా?"

సీతారాముడు చెప్పినదంతా ఆకళించుకుని తల వూపాడు రవణ. సీతారాముడు అందర్నీ సర్ది చీకట్లో కూర్చోబెట్టాడు. ఆ అందరిలోనూ సోవుల్ని చూసి వులిక్కి పడ్డాడు సీతారాముడు.

"ఒరేయి, నీకు రేపు లగ్గమైతే ఈడికొచ్చావా? ఇంటికి పోరా దొంగనాయాలా."

"నేం పోను. మాకు మాత్రం కావద్దా బియ్యం? మీరు తెచ్చుకునే వాళ్లా, నేను పూరుకునే వాడినా?" జాలిగా చూశాడు సీతారాముడు సోవులువైపు.

"సరే వుండు కాని నువ్వు నేను చెప్పినట్టు వినాల తెలుసా?"

వాళ్ళందరూ నిశ్శబ్దంగా క్షణాలు యుగాలుగా లెక్కించుకుంటూ కూర్చున్నారు. ఎక్కడో ఒక తీతువు పిట్ట కూసింది. ఊళ్లో కుక్కలు బొయ్యిమని అరుస్తుంటే వాళ్ళ గుండెలు రైలింజన్ల లాగా టకటకా కొట్టుకున్నాయి.

ఐదు నిమిషాలు-పది నిమిషాలు.... వాళ్ళకు యుగాలు గడిచినట్లనిపించింది. అంతలోనే దూరంగా లైట్ల కాంతి కనుపించింది. రవణ నిశితంగా పరీక్షించి చూశాడు. తప్పకుండా అదే! ఒక్కసారి చెవులు గింగుర్లెత్తేటట్లు ఈల వేశాడు. అంతా సర్దుకుని మోకాళ్ళ మీద కూర్చున్నారు. రవణ కూడా ఆ చీకట్లో వెనక్కి జరిగి కూర్చున్నాడు.

రయ్యిమని దూసుకు వస్తున్న వింఢు లారీకి తక్కున బ్రేకులు పడిపోయాయి.

"గురూ, ఏంది లారీ ఇక్కడా పావేం?" క్లీనరు కేకేశాడు.

"ఒరేయి, కాస్త కిందికి దిగరా!... ఇక్కడేదో అడ్డం వుంది-తియ్యాల."

వాళ్ళిద్దరూ కిందికి వంగి చూశారు. అక్కడ దారి కడ్డంగా చెట్టు ఒకటి పడి వున్నది. ఆ చెట్టు తీసెయ్యాలని వాళ్ళ ప్రయత్నం. కిందికి వంగారో లేదో-చుట్టూ పది, పన్నెండు ఆకారాలు వాళ్ళను చుట్టు ముట్టాయి. డ్రైవర్నీ, క్లీనర్నీ గట్టిగా పట్టుకున్నారు.

"నోరిప్పారా మరి మీ ప్రాణాలు మియ్యి కావు. గుర్తు బెట్టుకోండి."

గుడ్లురుముతూ అన్నాడు సీతారాముడు. పాపం వాళ్ళు కిక్కురుమనలేదు. గుటక మింగటానికి కూడా భయం వేసింది వాళ్ళకు.

"వూ, కానివ్వండింక." సీతారాముడు కేక వెయ్యగానే అందరూ లారీ మీద విరుచుకు పడ్డారు. క్షణంలో బరువైన బియ్యపు బస్తాలు వాళ్ళ వీపుల మీదకు చేరాయి.

డ్రైవరూ, క్లీనరూ ఇద్దరూ గుడ్లు మిటకరించుకుని చూస్తూ కూర్చున్నారు.

సీతారావుడు అనుచరులందరితోనూ మంతనాలు జరిపాడు.

డ్రైవర్నీ, క్లీనర్నీ ఏం చేయటం?.... వాళ్ళని విడిచి పెడితే ప్రమాదం కాదా?

సోవులు అడ్డుకున్నాడు.

"అబ్బా మనలాటి బీదోళ్ళే! వాళ్ళను ఇడిపి పెట్టేయ్. సంపితే ఖూనీ కేసవుద్ది! ఇహ ఎవడొచ్చినా బియ్యపు బస్తాలు దొరికేటి వొట్టివి. వాటిని దాచి పారేద్దాం.... డ్రైవరుకు మన వూరూ పేరూ చెప్పవద్దని చెపుదాం."

వాళ్ళు మంతనాలాడుతూ వుండగానే డ్రైవరూ, క్లీనరూ ఎప్పుడు జారుకున్నారో గర్రుమని చప్పుడు చేస్తూ లారీ మాయమై పోయింది.

* * *

బుగ్గలు రెండూ పూరించి సన్నాయి వూదుతున్నాడు మంగలి. మద్దెల దరువులు దాని కనుగుణంగా పడి పోతున్నాయి. లగ్నం పూర్తి కావొచ్చింది. సోవులూ, గంగీ ఎదురెదురుగా కూర్చొని తలంబ్రాలు పోసుకున్నారు.

గంగి గళ్ళకోక కట్టుకున్నది. గువ్వ కన్ను రవిక తొడుక్కుంది. బారెడు జడ బిగువుగా వేసుకుని, చామంతులు పెట్టుకుంది. కళ్ళకు కాటుకా, బుగ్గన చుక్కా, కల్యాణపు బొట్టూ పెట్టుకుని సుగసిగు దొంతరలలో తేలిపోతున్నది.

గంగి వొడి నిండా బియ్యం పోసి కట్టారు

సోవులు కొత్త పంచె కట్టుకుని తలపాగా చుట్టుకున్నాడు. లేచి నిలబడి కిర్రు చెప్పులు తొడుక్కున్నాడు. వాడి చిటికెన వేలు గంగి చేతిలో వుంది. వళ్ళిద్దరూ దేవుడికి నమస్కారాలు పెట్టారు. వాళ్ళు లోపలకు వెళ్ళబోతుండగా పందిట్లో కలకలం బయలుదేరింది.

తప్పులు చేసిన వారు వాటిని
ఒప్పులుగా సృష్టించుకుంటారా
తప్పును సమానంగా పంచుకో[illegible]
సంబంధం లేని అమాయకులతో

''ఊళ్లోకి పోలీసు లొచ్చారట. చాలా మందిని అరస్టు చేస్తున్నారట ''

సోవులు వులిక్కి పడ్డాడు. గంగి చేతిలో వున్న చిటికెన వేలు విడిపించు కున్నాడు.

' గంగీ, నువ్వు లోపలికి పో! నాకు అర్జెంటుగా పనొచ్చింది. ఆనక మళ్ళా కవపడతా.''

గంగి తల ఎత్తి ఆశ్చర్యంగా చూసింది. సోవులు పోలీసుల పేరు విన గానే అదుర్దా పడుతున్నాడు.

''మావా, నువు కూడా బియ్యమెత్తు కొచ్చావా?'' విగ్గదీసి అడిగింది,

''గంగీ, అయన్నీ మొగోళ్ళ విష యాలు నువ్వడక్కూడదు. నేనిప్పుడు పోలీసులకు చిక్కటానికి వీల్లేదు. నేను పోవాల.''

''పారిపోయి ఎక్కడకు పోతావు, మావా? ఎక్కడున్నా పట్టుకుంటారు ...''

గంగి సోవులు చేయి గట్టిగా పట్టు కుంది

' నన్నాదులెహ.... నేను పోలీసులకు చిక్కుతాననుకున్నావా? ఇక్కడుంటే— కూడు లేక చావాలి. ఎక్కడికి పోవాలో నాకు తెలుసు. వాళ్ళు నాకు అన్నం పెడ తారు. తుపాకీ కూడా ఇస్తారు గంగీ!''

గంగి గుడ్లు పెద్దవై పోయాయి అది సోవులువైపు ఆశ్చర్యంగా, అనుమానంగా చూస్తున్నది.

''నక్సలైట్లలో చేరతావా, మావా? నిన్ను కాల్చి చంపేస్తారు. నామీద వొట్టు మావా! నువ్వెళ్ళొద్దు. జైల్లో పెట్టినా మళ్ళీ యెంటనే ఇడిసి పెట్టేస్తారు. నా మాటిను మావా!''

---

షేవింగాలజీ

''నమస్కారాలు రండి రండి! మొన్న మీకు అమ్మిన వెంట్రుకల మొలిచే మందు బాగా పని చేసిందా? ' అన్నాడు మంగలి, అడావుడిగా షాపులోకి వస్తున్న అప్పారావుని చూచి,

''దానితో నాకో చిక్కొచ్చిందోయ్! మా ఆవిడ అది వార్నిష్ అనుకొని వాడే సింది''అన్నాడు

''అది సహజమేలెండి ఎవరైనా అంతే అనుకొంటారు.''

''నిజమే కావొచ్చు. అదిసరే మంచాన్ని గొరకడానికి ఏం తీసుకుంటావో ముందు చెప్పు ' అన్నాడు అప్పారావు.

—కె. రమాదేవి

కొత్త పెళ్ళికూతురు చేయి పట్టుకుని బతిమాలుతున్నది.

"గంగీ, నీకు తెలవదు. నాకు రాజారావుబాబు చెప్పాడు. మన బియ్యవన్నీ లారీలలో ఎక్కడెక్కడికో ఎల్లిపోతన్నా యంట.... ఎక్కువ ధరల కమ్ముకుని డబ్బు దాసుకుంటన్నారు.... ఇక్కడ మనం గింజల్లేక చస్తున్నాం ... ఎందుకీ కుక్క బతుకు? బతికి నన్నాళ్ళూ రాజాలాగా బతకాలి. ఈ దేశంలో భాగ్య


జ్యోతి మే పందొమ్మిదివందల డెబ్భైరెండు సంచిక

కణ్వాశ్రమం
- యం. రామకోటి

ఆశల శిఖరాలు
- యద్దనపూడి సులోచనారాణి

కాశ్మీర్ వీచికలు
- శ్రీరామచంద్

పచ్చిక
- పోల్కంపల్లి శాంతాదేవి

ఇదిప్రేమకధ
- ఏ.వి. సీతారామమూర్తి

రేఖ
- మాదిరెడ్డి సులోచన

ముగింపుకధ
- శ్రీరాజ్

మనసు జారితే
- విజయబాబు

కాలగతి
- మాగాపు అమ్మిరాజు

కబుర్లు
- చలసాని ప్రసాదరావు

గరీబ్ హటావ్
- కొల్లమడుగు రాజశేఖర రెడ్డి

పేరుపోనీ పెళ్ళినిధి కలదు
- ప్రకాశరావు

సినిమా * జోక్స్ * కార్టూన్స్ * రాజకీయము * ప్రశ్నోత్తరాలు

వంతులూ. వీదోళ్ళూ రెండు కులాలుండ గూడదు. నన్నిడిపి పెట్టెయ్ గంగీ! నేను పోవాలి.''

''మావా. నువు పోవద్దు. నేను విన్నిడిసి పెట్టను.''

గంగి గట్టిగా సోవులు చేయి పట్టు కుంది సోవులు గింజుకుంటున్నాడు. వాళ్ళిద్దరి చుట్టూ జనం పోగయి గందర గోళంగా మాట్లాడుకుంటున్నారు. గంగులు పారిపోదామని ఆలోచిస్తూ వుండగానే ఇనప బూట్లు టకటక లాడించుకుంటూ పోలీసులు వచ్చి పసుపు దారం కట్టిన సోవులు చేతులకు సంకెళ్ళు తగిలించారు. వాళ్ళు బియ్యపు బస్తాలన్నీ పట్టేశారు.

గంగమ్మ రివ్వున వచ్చి అతని చేతులు పట్టుకున్నది.

సోవులు విదిలించి కొట్టాడు.

''ఇంకెందుకు... నీ కోరిక తీరిందిగా! ఇగ హాయిగా బతుకు.''

సోవులు నిష్ఠూరంగా మాట్లాడుతుంటే గంగి విలవిల్లాడి పోయింది.

గంగి కళ్ళల్లో కన్నీళ్ళు....

కొత్త మురిపాలు తీరలేదు. కాళ్ళ పారాణి తడి ఆరలేదు. పెట్టిన గాజులు మాయలేదు. కట్టిన కోక నలగలేదు. చెక్కిళ్ళ వెంట కన్నీళ్ళు జారి కొత్త కోకను తడిపేశాయి. సంకెళ్లు తగిలించిన సోవులు చేతులు ఆ కన్నీళ్ళతో తడిసి పోతున్నాయి. •

లవ్వాలజీ

నేనొక అందమైన ధనవంతుణ్ణి ప్రేమించా. మా యిద్దరి తల్లిదండ్రులూ ఒప్పుకున్నారు. మా వివాహం సుఖప్రదమౌతుందనే నమ్మకం మాకుంది.'' అంది ఆమె డాక్టరుతో.

''మరి ఇంకేం ఇందులోనే చెయ్యగలి గేదేముందమ్మా'' అన్నాడు సైకి యాట్రిస్టు.

ఆమె కాసేపు ఆగి ''ఈ విషయాన్ని మా వారితో చెప్పాలంటే భయంగా ఉందండీ'' అంది కూల్‌గా.

—కె. రమాదేవి.